క్లుప్తంగా

బీఆర్ఎస్‌లో చేరిక

నర్సంపేట : మండలంలోని బాంజిపేట గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు యువకులు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కాగా, పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

వక్ఫ్ స్థలాల పరిశీలన



చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాలలో వక్ఫ్ స్థలాలను ఎస్సై షేక్ ఇమామ్, వక్ఫ్ బోర్డు అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ మహబూబ్ పాషా సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ స్థలాలను పరిశీలిస్తున్నామన్నారు. అనంతరం మండల కేంద్రంలోని మజిదే మహ్మదీయ మసీదులో కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

సమ్మె నోటీసు అందజేత

వరంగల్ (పర్వతగిరి): తమను వెంటనే రెగ్యులర్ చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు.

'సర్వేపల్లి'కి ఘన నివాళి



దుగ్గొండి : మండలంలోని గిర్నిబావి మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాలయంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. సర్వేపల్లి చిత్రపటానికి ప్రిన్సిపాల్ దేవేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, సుకుమార్, సోమారాణి, సురేష్, కోటి, బషీర్, కిరణ్, రమేష్, సునిత, అనిత, ప్రేమలత పాల్గొన్నారు.

మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించాలి

చెన్నారావుపేట : ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర ప్రకటించాలని ఎంసీపీఐ(యు) మండల నాయకుడు జన్ను రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం మొక్కజొన్న పంటకు మద్దతు ధర రూ. 2,500 ప్రకటించాలని, ప్రతి మండలంలో ఐకేపీ సెంటర్ల ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని కోరారు. వడగళ్ల వానతో నష్టపోయిన మొక్కజొన్న, మిర్చి రైతులను ఆదుకోవాలన్నారు.

త్వరలో భూమి పూజ

నర్సంపేట : నియోజకవర్గంలో త్వరలో గొల్లకురుమల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నట్లు గొల్లకురుమ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆబోతు రాజుయాదవ్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా నాయకుడు మైల రాజుయాదవ్, నల్లబెల్లి మండల నాయకుడు బూస సాంబయ్యయాదవ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



రాయపర్తి : రాయపర్తి గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మచ్చ రమేష్ , ప్రధాన కార్యదర్శిగా సోడెపు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా పాపిడికాయల అంజయ్య, చెగొండ సాయి, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా గుగులోత్ సోమ్లా నాయక్, గారే ఉప్పలస్వామి, బీసీ సెల్ అధ్యక్షుడిగా పూజారి సాగర్, మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఫెరోజ్, యూత్ అధ్యక్షుడిగా పేరోని ప్రవీణ్, యూత్ ఉపాధ్యక్షుడిగా గుగులోత్ నరేందర్ నాయక్, ముఖ్య సలహాదారులుగా ముద్రబోయిన వెంకన్న, ఓర్సు యాకయ్య, సహాయ కార్యదర్శులుగా పోగుల కొండ రాజు, చందు కుమార్, ఉబ్బని నవీన్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్, మైనార్టీ మండల అధ్యక్షుడు అఫ్రోజ్, నాయకులు భిక్షపతి, కోతి వీరన్న, కుంట రాజు, పూజారి శ్రీనివాస్, నాయకులు పీరని మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలోని పర్వతాల శివాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి అభిషేక పూజలు నిర్వహించారు.

ప్రతీ రైతును ఆదుకుంటాం

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



ఖానాపురం: చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి తదితరులు

చెన్నారావుపేట : వడగళ్ల వానతో నష్టపోయిన ప్రతీ రైతును ఆదుకుంటామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని చెన్నారావుపేట, ఉప్పరపల్లి గ్రామాలలోని రైతు వేదికలలో సోమవారం గతేడాది పంటలు నష్టపోయిన రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక చొరవతో మొట్టమొదటి సారి ఇన్‌పుట్ సబ్సిడీ ద్వారా చెక్కులను అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో డీహెచ్ఎస్ఓ శ్రీనివాస్, హెచ్ఓ తిరుపతి, ఏఓ సూర్యనారాయణ, ఎంపీపీ బాదావత్ విజేందర్, జెడ్పీటీసీ బానోత్ పత్తినాయక్, ఆర్‌బీఎస్ జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, మండల కన్వీనర్ బుర్రి తిరుపతి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ, సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి, మురహరి రవి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎం గఫ్ఫార్, ఏఈఓలు స్మిత, వినయ్, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, జున్నూతుల రాంరెడ్డి, విజేందర్‌రెడ్డి, అనుముల కుమారస్వామి, ఎంపీటీసీలు రైతులు పాల్గొన్నారు.

రైతులను పట్టించుకోని ప్రతిపక్ష నాయకులు

ఖానాపురం : అకాల వర్షాలతో రైతుల పంటలు నష్టపోయారని, కనీసం ఓదార్చడానికి కూడా రాని ప్రతిపక్ష నాయకులు ఎన్నికలు దగ్గరపడుతున్నందున ప్రజల వద్దకు వస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని అశోక్ నగర్ క్లస్టర్ పరిధిలోని 2022లో అకాల వర్షంతో నష్టపోయిన 560మంది రైతులకు రూ.27,27,256లను అందజేశారు. కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, వైస్ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, ఏఓ బోగ శ్రీనివాస్, ఏఈఓ నాగరాణి, సంతోష్, సర్పంచ్‌లు కవిత, అశోక్, వెంకన్న, హత్య, ఎంపీటీసీలు, రైతుబంధు కన్వీనర్‌లు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నాడు దుఃఖం..నేడు సంతోషం

అశోక్‌నగర్ క్లస్టర్ పరిధికి చెందిన జాటోత్ ఈర్య నాడు కుమార్తె వివాహం చేసే క్రమంలో అకాల వర్షంతో పంట నష్టం జరిగింది. పరిశీలనకు వెళ్లిన ఎమ్మెల్యే పెద్ది వద్ద బోరున విలపించడంతో నాడు ఆ రైతు దుఃఖాన్ని ఓదార్చి.. నేడు అదే రైతుకు పరిహారం చెక్కు అందించడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పోడు హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



యాత్రలో మాట్లాడుతున్న దొంతి మాధవరెడ్డి

నల్లబెల్లి : పోడు, బీడు, బంజర భూములకు హక్కు పత్రాలు, గిరిజనులకు ఆరు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మండలంలోని మూడుచెక్కలపల్లి, గోవిందాపూర్, ఎర్రచెరువుతండా, వేదనగర్, శంషాబాద్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి మాధవరెడ్డి ఆదివారం రాత్రి పాదయాత్ర చేపట్టారు. మహిళలు మంగళహారతులతోస్వాగతం పలికారు. రైతులు, నిరుద్యోగులను పలుకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలో మాధవరెడ్డి ప్రజలను ఉద్దేశిస్తూ మాట్లాడారు. నాయకులు పాల్వాయి శ్రీనివాస్, చిట్యాల తిరుపతిరెడ్డి, మాలోత్ రమేష్, చార్లా శివారెడ్డి, వైనాల అశోక్, మాలోత్ అంజలి, కడుదూరి కట్టయ్య, చెల్పూరి జోతి, జిల్లా మునేందర్, భూక్య రమేష్, వెంకన్న, తోట రాజు, మంద మధు తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

చెన్నారావుపేట : ప్రజల ఆదరణతో కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ మేరకు మండలంలోని పాపయ్యపేట గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వహించారు. స్థానికులు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

తెరుచుకోని అంగన్‌వాడీ సెంటర్

పట్టించుకోని అధికారులు



తాళం వేసి ఉన్న అంగన్‌వాడీ సెంటర్

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని భోజ్యా నాయక్‌తండాలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్ సోమవారం తెరుచుకోలేదు. ఉదయం 11గంటల సాక్షి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సెంటర్‌ను విజిట్ చేయగా తాళం వేసి కనిపించింది. అయితే గతేడాది ఈ అంగన్‌వాడీ కేంద్రంలో పనిచేసే టీచర్ మృతిచెందడంతో భాంజీపేట గ్రామ శివారులోని నర్సు నాయక్ తండాకు చెందిన అంగన్‌వాడీ టీచర్ విజయకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఆమె వారానికి మూడురోజులు రెగ్యులర్ అంగన్‌వాడీ సెంటర్‌లో, మూడు రోజులు ఇన్‌చార్జ్ సెంటర్‌లో విధులు నిర్వహించాల్సి ఉంది. అంగన్‌వాడీ సెంటర్‌కు సరుకులు వచ్చినప్పుడు, గర్భిణులకు, బాలింతలకు పంపిణీ చేసే క్రమంలో ఇతర సమయంలో ఈ సెంటర్‌కు టీచర్ విజయ వచ్చి వెళ్తోంది. కాగా ఆయా కాంతమ్మ ఇదే అదునుగా భావించి టీచర్ వచ్చిన సమయాల్లోనే సెంటర్‌కు రావడం మిగతా సమయాల్లో సెంటర్‌కు రాకుండా తాళం వేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేసవికాలంలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు కొనసాగించాల్సి ఉంది. కానీ ఈసెంటర్ ఎప్పుడు తీస్తారో.. ఎప్పుడు మూస్తారో ఎవరికి అర్థం కావడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని పలువురు బాహటంగానే విమర్శిస్తున్నారు.

చర్యలు తీసుకుంటాం..

విధుల పట్ల ఎవరైనా ఆలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.. భోజ్యా నాయక్‌తండా అంగన్‌వాడీ సెంటర్ సోమవారం తెరవకుండా తాళం వేసి ఉందని మాదృష్టికి రాలేదు. ఒకవేళ తాళం వేసి ఉంటే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం.

- రాధిక, సీడీపీఓ, నర్సంపేట

గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి



నర్సంపేట : నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ శివారు 601/1లో, చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో సర్వే నంబర్ 289/1లో ప్రభుత్వ భూములలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఎం పట్టణ కమిటీ, చెన్నారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అంబేడ్కర్ సెంటర్ నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏఓకు వినతిపత్రం అందజేశారు. హనుమకొండ శ్రీధర్, చెన్నారావుపేట మండల నాయకులు మొగులోజు శారద, నర్సంపేటపట్టణ నాయకులు బాలకృష్ణ, రాజు, నాయకులు ఎండి.ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, కలకోట అనిల్, జగన్నాథం, కార్తీక్, ప్రవళిక, ఎస్.బాబు, ఇంద్ర, నాగమణి, విలియంకేరి, బాబు, సదయ్య, బషికె అలివేలు, అలివేలు, దేవేందర్, చీకటి కవిత, కట్కూరి స్వప్న, సుభద్ర, ఉమారాణి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరిలో గల ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారికి ప్రభుత్వం పట్టాలు ఇచ్చి డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో సోమవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

సంక్షిప్త సమాచారం

ఉపాధి పనులు ప్రారంభం



సంగెం : మండల కేంద్రంలోని ఆర్లకుంటలో ఉపాధిహామీ పథకంలో భాగంగా పూడికతీత పనులను ఎంపీపీ కళావతి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి బాబు, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, ఉప సర్పంచ్ కక్కెర్ల శరత్, వార్డు సభ్యులు మల్లికార్జున్, నాయకులు పులి వీరస్వామి, సదయ్య, నాగార్జున శర్మ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పంపిణీ



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కోపాకుల చెరువు సమీపంలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, ఆశ కార్యకర్తలు సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు చిరుతం మాధవి, వసుమతి, బొనగాల శ్రీలత, కోరె వసంత, పద్మ, మమత, కుమారస్వామి, అరుణ ఉన్నారు.

ఆర్థికసాయం

గీసుకొండ : మండలంలోని మనుగొండకు చెందిన ఎర్రల ఏలేంద్ర, శ్రీను, స్వప్న పేద దళిత కుటుంబానికి చెందిన అన్నదమ్ములు తమ తల్లిదండ్రులను కోల్పోయి అనాథలయ్యారు. అక్క ఏలేంద్ర నరాల వ్యాధితో బాధపడుతుంది. అన్న శ్రీనుకు మతిస్థిమితం లేకపోవడం, చెల్లెలు స్వప్న వారి పోషణకోసం చదువు మానేసి కూలీ పని చేస్తుంది. వారి స్థితిని తెలుసుకున్న గీసుకొండకు చెందిన స్టేట్‌బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ పెగ్గళ్లపాటి లక్ష్మీనారాయణ రూ. 5 వేల నగదు, 50 కిలోల బియ్యం, రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను సాయం చేశారు. కాగా సోమవారం బీఆర్ఎస్ నాయకులు రడం భరత్, కర్ణకంటి రాంమూర్తి బాధితులకు అందించారు.

వ్యవసాయానికి మంచి గుర్తింపు

వర్ధన్నపేట : భారతీయ వ్యవసాయానికి ప్రపంచంలోనే మంచి గుర్తింపుందని, దేశంలో ఏ సాయం ఆగిన వ్యవసాయం మాత్రం ఆగదని వ్యవసాయ విస్తరణ అధికారి కార్తీక్ అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మట్టి సేకరణ, పరీక్ష అనే అంశంపై నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సులో భాగంగా మట్టి సేకరణ విధానంపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. మట్టి పరీక్షపై విద్యార్థులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సమత, కన్వీనర్ బి.శ్వేత, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

నర్సంపేట : పట్టణంలో రోడ్డు ఆక్రమించి ప్రైవేట్ వ్యక్తులు సైడ్ కాల్వ నిర్మిస్తున్న మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని నర్సంపేట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. ఈ మేరకు నర్సంపేటలోని బాలికల వసతి గృహం, పశువైద్యశాలకు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో కొందరు రియల్టర్లు రోడ్డును ఆక్రమించి డ్రెయినేజీ నిర్మిస్తున్నారని సోమవారం వేముల సాంబయ్యగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కమిటీ సభ్యులు, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. అనంతరం సైడ్‌కాల్వను తొలగించి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్యాలయ అధికారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎలకంటి విజయ్‌కుమార్, వేముల సారంగంగౌడ్, పంబి వంశీ పాల్గొన్నారు.

కుర్చీల బహూకరణ



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పోతరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో శ్రీకాంతాల మిథున్‌రెడ్డి, శ్రావణి దంపతులు సోమవారం 30కుర్చీలు, రెండు గ్రీన్ బోర్డులను సొంత ఖర్చుతో విద్యార్థులకు అందించారు. హెచ్ఎం అరుణ, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేష్, బీఆర్ఎస్ నాయకులు మంద బాబురావు, తాళ్లపెల్లి సుధాకర్, ఏకుల చిన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగుల పంపిణీ

సంగెం : మండలంలోని మొండ్రాయి గొల్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు మల్లేశం, ఎంపీటీసీ కొనకటి రాణిమొగిలి, పంచాయతీ కార్యదర్శి జనార్దన్, యువజన సంఘం అధ్యక్షుడు పరికి ఉమేష్, నాయకులు కుమార్, వీరస్వామి, పరికి కిషన్, అజయ్, ప్రశాంత్, అశోక్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం



ఖానాపురం : మండలంలోని బుధరావుపేట గ్రామానికి చెందిన మహాత్మా గాంధీ ఆటో ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సోమవారం విరాళం అందజేశారు. ఖానాపురం పోలీస్ సిబ్బందికి యూనియన్ అధ్యక్షుడు పసునూరి వెంకన్న ఆధ్వర్యంలో రూ.6వేలను అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బాధ్యులు పాష, మోడెం ఎల్లగౌడ్, సురేష్, మహేష్, రమేష్ పాల్గొన్నారు.

వర్ధంతి సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాజాసాహెబ్

నర్సంపేట : పీడిత ప్రజల ఆశాజ్యోతి మహ్మద్‌గౌస్ రెండో వర్ధంతి, స్తూపం ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యు) డివిజన్ కార్యదర్శి ఎండి.రాజాసాహెబ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని ఓంకార్ భవన్‌లో ఎంసీపీఐ(యు) ఆధ్వర్యంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాసాహెబ్ మాట్లాడుతూ మహ్మద్‌గౌస్ రెండో వర్ధంతి సభ ఈనెల 19వ తేదీన రాయపర్తి మండలం కొత్తూరు గ్రామంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశానికి మేధావులు, విద్యార్థులు పార్టీ నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. కుసుంబ బాబురావు, రమేష్, నాయకులు మిట్టపల్లి అజయ్‌బాబు, వీరన్న, గణేష్ పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయండి

రాయపర్తి : బహుజన బాంధవుడు, పీడిత వర్గాల ఆశాజ్యోతి ఎంసీపీఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మహ్మద్‌గౌస్ ద్వితీయ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు.

పోస్టర్ల ఆవిష్కరణ

వరంగల్ (పర్వతగిరి) : మహ్మద్‌గౌస్ రెండో వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసీపీఐ(యూ) మండల కార్యదర్శి ఎండి.ఇస్మాయిల్ కోరారు. ఈ మేరకు మండలంలోని కొంకపాక శివారులో గల ఓ రైస్‌మిల్లు కార్మికులతో కలిసి సోమవారం సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు ఎం.మల్లేష్, రమేష్, శ్రీకాంత్, ఎల్లన్న, ఉప్పలయ్య, ఏరియా నాయక్, దామోదర్ రెడ్డి, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి



భిక్షపతి(ఫైల్)

ఖానాపురం : మండలంలోని వేపచెట్టు తండాకు చెందిన గుగులోత్ భిక్షపతి(46) ఈనెల 13న పొలం వద్దకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి కిందపడిపోయాడు. గమనించిన వాహనదారులు సర్పంచ్‌కు సమాచారం అందించడంతో నర్సంపేటలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. భిక్షపతికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఆటోలో నుంచి జారిపడి మహిళ..



నర్సమ్మ(ఫైల్)

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారం గ్రామానికి చెందిన నాయిని నర్సమ్మ (55) చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కుమారుడు రమేశ్, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ధర్మారం గ్రామానికి చెందిన నర్సమ్మ ఈ నెల 6న జాన్‌పాకలోని సోని మిల్లులో మిరప తొడిమెలు తీసే పని కోసం కూలీకి వెళ్లింది. పని ముగించుకుని అదే రోజు సాయంత్రం ఇంటికి రావడానికి ఆటో ఎక్కి డ్రైవర్ పక్కనే కూర్చుంది. కాగా నర్సమ్మ కళ్లు తిరిగి ఓ వైన్స్ సమీపంలోకి రాగానే కింద పడిపోయింది. తలకు బలమైన గాయాలు కాగా ఆమెను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. నర్సమ్మ కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సట్ల రాజు తెలిపారు.

గుండెపోటుతో వృద్ధుడు..



ఇంద్రయ్య(ఫైల్)

నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ షాపు యజమాని కొత్తపెల్లి ఇంద్రయ్య(55) గుండెపోటుతో సోమవారం మృతి చెందాడు. దుగ్గొండి మండలంలోని గుడ్డెలుగులపల్లి గ్రామానికి చెందిన ఇంద్రయ్య కొంత కాలం క్రితం నల్లబెల్లి మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ షాపు ఏర్పాటు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఇంద్రయ్య విద్యుత్ మోటర్ రిపేరు చేస్తుండగా ఛాతినొప్పితో అస్వస్థతకు గురై ఒక్కసారిగా కుప్పకూలాడు. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు.

ముస్లింలకు రంజాన్ కానుకలు



నల్లబెల్లి: ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్న పెద్ది స్వప్న తదితరులు

నర్సంపేట : రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ముస్లిం కటుంబాలకు కానుకగా అందజేస్తున్న దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్ష చేస్తూ రంజాన్ పర్వదిన వేడుకలు నిర్వహించుకోబోతున్న ముస్లిం పేదకుటుంబాలకు అందజేసే ఈ చిరు కానుక మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, కౌన్సిలర్లు మహ్మద్‌పాషా, కో ఆప్షన్ సభ్యుడు యాకుబ్, తహసీల్దార్ రామ్మూర్తి, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

సహాయ సహకారాలు అందిస్తాం..

నర్సంపేట పట్టణంలోని జామే ఏ మజీద్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ రజనికిషన్ , వైస్ చైర్మన్, కౌన్సిలర్స్ పాలక మండలి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రజనికిషన్, పట్టణ సీఐ పులి రమేష్, మజీద్ అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్‌నబీ తదితరులు పాల్గొని ఒకరికి ఒకరు అప్యాయతతో ఫ్రూట్స్ తినిపించుకున్నారు.

ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

నల్లబెల్లి : ముస్లిం, మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీ ఊడుగుల సునీతతో కలిసి ఆయా గ్రామాలకు చెందిన 90మంది ముస్లింలకు దుస్తులతో పాటు రూ.18 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీ ఫ్లోర్ లీడర్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు కేసీఆర్ ప్రభుత్వం సమానంగా చూస్తూ వారివారి పండుగలకు ప్రతి ఏటా కానుకలను అందజేస్తున్నట్లు తెలిపారు. అంతకుముందు ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపీటీసీ జన్ను జయరావు, బీఆర్ఎస్ నల్లబెల్లి అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, ముస్లిం మతపెద్దలు నన్నేసాహెబ్, షబ్బీర్, సద్దాం, కాసీం, షాబీర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ప్రజలకు ఉపాధిహామీ వర్తింపజేయాలి

నర్సంపేట : పట్టణాల్లో ఎలాంటి ఉపాధి లేక ఆర్థికంగా చితికిపోతున్న పేదలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆయా వార్డులలో సోమవారం నిర్వహించిన ఉత్తర యుద్ధం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. పట్టణ ప్రజలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింప చేసేంత వరకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. మున్సిపల్ పరిధిలో ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడమే కాకుండా గ్రామీణ ప్రాంతంలో ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయకపోగా, కొత్త పద్ధతులతో జాబ్ కార్డ్ హోల్డర్స్‌ను మరింత ఇబ్బందులకు గురి చేసే నూతన విధానాలను తిప్పికొట్టేందుకు ఉత్తర యుద్ధం కార్యక్రమం ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనికిషన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, నాయకులు లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, యువరాజ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు పాల్గొన్నారు.